




# కరపత్రం

SINCE 2014

గురువారం ఆగస్ట్ 21 2025 | సంపుటి :0 | సంచిక :306 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## భారత్ విషయంలో అమెరికా తీరు అన్యాయం: రష్యా



తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్‌పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు. భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం భవిష్యత్తులోను కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీ సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. భారత్‌తో సంబంధాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థలను ఆయుధంలా వాడుతోందని విమర్శించారు. వాస్తవానికి మిత్రులు ఎప్పుడూ ఆంక్షలు విధించరని వాషింగ్టన్‌ను దెప్పిపొడిచారు. రష్యా భవిష్యత్తులోను భారత్ అలాంటి చర్యలు తీసుకోదన్నారు. భారత్‌కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చమురు సరఫరా చేసేందుకు మాస్కో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందన్నారు. ప్రస్తుతం సగటున 5 శాతం డిస్కౌంట్‌తో భారత్ అవసరాల్లో 40శాతం సరఫరా చేస్తున్నామన్నారు. అమెరికా మార్కెట్లకు ఎగుమతి చేసేందుకు భారత్ ఇబ్బంది పడుతుంటే.. రష్యా మార్కెట్లు స్వాగతం పలుకుతాయని చెప్పారు. భారత్ ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో అండగా ఉండటానికి తమ దేశం కట్టుబడి ఉందని రోమన్ వెల్లడించారు.

పేజి 2లో ▶

## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల



2లో

## ఆ దుర్ఘటనకు అందరూ బాధ్యులే..

## ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా?



2లో

# అప్పుడు హైటెక్ సిటీపై అవహేళన..

## ఇప్పుడు మూసి ప్రక్షాళనపై విమర్శలు: రేవంత్ రెడ్డి

### హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్



రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు.

పేజి 2లో ▶

## పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులకు ఇలాంటి పరిస్థితి రాలేదు: కేటీఆర్



2లో

- యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు.
- పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులకు ఇలాంటి పరిస్థితి రాలేదని, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ రంగంపై ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తోందని ఆయన అన్నారు.
- కాంగ్రెస్ నాయకులే యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారని, ఓ రైతు మూడు బస్తాల యూరియా తీసుకుంటే నాన్‌బెయిలబుల్ కేసు పెట్టారని కేటీఆర్ ఆరోపించారు.

## ఏఐ ద్వారా భక్తులకు 1-2 గంటల్లో శ్రీవారి దర్శనం:

### తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు



2లో

# సంపాదకీయం

## సైద్ధాంతిక పోరులో న్యాయకోవిదుడు

‘గోవా తొలి లోకాయుక్తగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని నియమించాలనుకుంటున్నాను’ అని 2013లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ పరిక్కర్ అధికారులకు, పాలక పార్టీ నేతలకు చెప్పినప్పుడు వారు ఆశ్చర్యపోయారు. ‘అదేమిటి సార్, ఆయన ఆలోచనా విధానానికీ మన ఆలోచనా విధానానికీ ఏ మాత్రం సరిపడదు. ఆయన బీజేపీ భావజాలం అంటే ఇష్టపడరు. పైగా స్వతంత్రంగా ఆలోచిస్తారు’ అని పార్టీ నేత ఒకరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ‘లోకాయుక్త పదవిలో అలా స్వతంత్రంగా ఆలోచించేవారే కావాలి. నిక్కచ్చిగా, నిజాయితీగా వ్యవహరించేవారే ఆ పదవిని సరిగా నిర్వహించగలరు. అలాంటి పదవుల్లో ఉన్నవారు సిద్ధాంతాలకు అతీతంగా ఉండాలి. నేను ఎంతో మంది న్యాయమూర్తుల పేర్లను, వారి నేపథ్యాన్ని పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చాను’ అని మనోహర్ పరిక్కర్ జవాబిచ్చారు. ఆ తర్వాత ఆయన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఫోన్ చేశారు. ‘మిమ్మల్ని లోకాయుక్తగా నియమించాలనుకుటున్నాను. దయచేసి ఆ పదవి స్వీకరించండి’ అని అభ్యర్థించారు. తన ఆలోచనా విధానం వేరని, తాను స్వతంత్రంగా వ్యవహరిస్తానని సుదర్శన్‌రెడ్డి చెప్పినా పరిక్కర్ వినలేదు. ‘అవన్నీ నాకు తెలుసు..’ అని ఆయన చెప్పారు. దీనితో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గోవా లోకాయుక్త చట్టం ప్రతినొకదాన్ని తెప్పించుకుని అధ్యయనం చేశారు. అందులో ఎన్నో లోపాలున్నాయని, ముఖ్యంగా ఈ చట్టం ప్రకారం ముఖ్యమంత్రిని విచారించే అధికారం లోకాయుక్తకు లేదని తెలుసుకున్నారు. ఆ చట్టాన్ని సవరిస్తేనే లోకాయుక్త పదవిని ఆమోదిస్తానని చెప్పారు. అందుకు పరిక్కర్ ఆమోదించడమే కాక ముఖ్యమంత్రిని కూడా దాని పరిధిలో చేర్చడంతో ఇక కాదనలేక జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆ పదవిని స్వీకరించారు. తన సిబ్బందిని తానే నియమించుకుంటానని చెప్పినా పరిక్కర్ అంగీకరించారు. లోకాయుక్త పదవి స్వీకరించిన తర్వాత ఆయన మొదట మనోహర్ పరిక్కర్‌పై వచ్చిన ఆరోపణలనే విచారణకు స్వీకరించి సీఎంను తన కార్యాలయానికి పిలిపించారు. పరిక్కర్ ఏ మాత్రం సంకోచించకుండా ఎటువంటి మందీ మార్బలం లేకుండా వచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్ల లోకాయుక్త పదవిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎక్కువ కాలం ఉండలేదు. అయితే తాము నియమించిన వారందరూ తమకు జీ హుజూర్‌గా ఉండాలని భావించే నేటి రాజకీయ నాయకుల్లో ఎందరు మనోహర్ పరిక్కర్ లాగా ఉంటారు? ఎందరు జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి లాగా నిక్కచ్చిగా వ్యవహరిస్తారు?

ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ప్రకటించింది. ఇవాళ ఒక చారిత్రక నేపథ్యంలో జరుగుతున్న ఎన్నిక ఇది. కొద్ది రోజుల క్రితం వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. అయితే నెగ్గుకు రాగలదని చెప్పలేం. గెలుపోటములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సంకేతాత్మక సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో ఉపరాష్ట్రపతి పదవి నిర్వహించిన మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హిదయతుల్లా బాటలో నడిచిన న్యాయకోవిదుడు. గోలక్‌నాథ్ కేసులో అప్పటి సీజే కోకా సుబ్బారావుకు బాసటగా నిలిచి ప్రాథమిక హక్కులను పార్లమెంట్ సవరించడానికి వీల్లేదని జస్టిస్ హిదయతుల్లా స్పష్టంగా చెప్పారు. పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించినా సరే, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కుదించే హక్కు దానికి లేదని, ఎందుకంటే పార్లమెంటు కూడా రాజ్యాంగం ప్రకారం ఏర్పడినదేనని చెప్పిన న్యాయమూర్తి జస్టిస్ హిదయతుల్లా. ఆయన నిర్వహించిన ఉపరాష్ట్రపతి పదవికి దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పోటీ చేయించేందుకు ఇండియా కూటమి నిర్ణయించడం విశేషం.

ఎందుకంటే సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. ‘సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందే’నని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ‘ద కేసెస్ దట్ ఇండియా ఫర్ గాట్’ (భారతదేశం మరిచిపోయిన కేసులు) అన్న పుస్తకంలో ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు చింతన్ చంద్రచూడ్ ప్రస్తావించిన పది ముఖ్యమైన తీర్పుల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన తీర్పు కూడా ఉన్నది. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించబోవని ఆయన విస్పష్టీకరించారు. నిజానికి పీయూసీఎల్ లాంటి పౌర హక్కుల సంస్థలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఈ కేసును విచారించకూడదని ఒక అజ్ఞాత లేఖ వచ్చినప్పటికీ ఇరు పక్షాల న్యాయవాదులు ఆయన ఈ కేసును విచారించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రకటించడం విశేషం. 45వ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా అభిశంసనకు ఏడు ప్రతిపక్షాలు సమర్పించిన పిటిషన్‌పై రాజ్యసభ చైర్మన్‌గా ఉన్న నాటి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు నిర్ణయం తీసుకునేముందు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి న్యాయసలహాను తీసుకున్నారు. ఇప్పుడు అదే ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్‌రెడ్డి పోటీలో ఉండడం యాదృచ్ఛికం.

జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడంలో ఆశ్చర్యం లేదు. మామూలుగా ఆయితే వాజపేయి %-% అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించి తన టీమ్ వ్యక్తిని నియమించుకోవడం మోదీకి పరిపాటి. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. ‘బీజేపీకి ఆ అండదండలు అవసరం లేదు’ అని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు, ఇప్పటి పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. రాధాకృష్ణన్ సామాన్య వ్యక్తి కాదు. ఆయన 16 సంవత్సరాల చిరుప్రాయంలోనే ఆర్‌ఎస్‌ఎస్‌కు అంకితమయ్యారు. ‘సంఘ్’ తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు.

# అప్పుడు హైటెక్ సిటీపై అవహేళన.. ఇప్పుడు మూసీ ప్రక్షాళనపై విమర్శలు: రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

### ఆ దుర్ఘటనకు అందరూ బాధ్యులే..

## ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా?

మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్‌టెల్ తెలంగాణ హైకోర్టు లో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్‌టెల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఎయిర్‌టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. “కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలి”అని హైకోర్టు వ్యాఖ్యానించింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటున్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీజీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీజీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.

## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## ఏఐ ద్వారా భక్తులకు 1-2 గంటల్లో శ్రీవారి దర్శనం:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఏఐ ద్వారా భక్తులకు 1-2 గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదేలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.“సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. తితిదే నుంచి ఒంటిమిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళ్లు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ- టెండర్ల ద్వారా హోటళు కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తాం. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం. బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించాం” అని తితిదే ఛైర్మన్ తెలిపారు.

### తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా?..

తితిదే పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. తీర ప్రాంతాల్లో మతమార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మించాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తితిదే అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో తితిదే ఆలయాలు ఉన్నాయి. తితిదే ఆలయాల విషయమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతాం. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులకు ఇలాంటి పరిస్థితి రాలేదు: కేటీఆర్



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో రెండు నెలలుగా దయనీయమైన పరిస్థితి ఉందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ (%ఖు=%) విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు.

“ఎరువుల బస్తాల కోసం రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులకు ఇలాంటి పరిస్థితి రాలేదు. వ్యవసాయశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి ఎలాంటి సమీక్ష చేయలేదు. ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వ్యవసాయ శాఖకు ఇతర శాఖలతో సమన్వయం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఓ రైతు 3 బస్తాల యూరియా తీసుకుంటే నాన్‌బెయిలబుల్ కేసు పెట్టారు. బ్లాక్ మార్కెట్‌లో కాంగ్రెస్ నేతలే యూరియా అమ్ముతున్నారు. దిల్లీకి 51సార్లు వెళ్లిన రేవంత్‌రెడ్డి.. ఒక్క బస్తా యూరియా తీసుకురాలేకపోయారు. ఎరువుల కొరతపై లోక్‌సభలో రాహుల్‌గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదు?ఏపీ మంత్రులు దిల్లీకి వెళ్లి యూరియా తెచ్చుకుంటున్నారు. కాంగ్రెస్, భాజపా రైతులను మోసం చేస్తున్నాయి. రామగుండం యూనిట్‌ను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలి” అని కేటీఆర్ డిమాండ్ చేశారు.


## రెస్టారెంట్ యజమానికి జరిమానా

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపెల్లి**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో రోడ్డుపై ఇష్టానుసారంగా చెత్త వేసిన రెస్టారెంట్ యజమానికి పురపాలక సంఘం కమిషనర్ టి. మోహన్ ఆదేశాలతో రూ. 2000 జరిమానా బుధవారం విధించారు. రోడ్లపై వాహనాలు నిలపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించని దుకాణదారులపై చర్యలు తీసుకుంటూ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తో కలిసి అవగాహన కల్పించారు. షాపు యజమానులు రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదని కమిషనర్ హెచ్చరించారు.

## భూభారతి నివేదికలు పరిశీలించాలి



### - అదనపు కలెక్టర్

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని తహశీల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భూ భారత్ నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గోదుర్ గ్రామంలోని రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును సందర్శించి, ఖరీఫ్ 2024-25 బియ్యాన్ని త్వరగా మిల్లింగ్ చేసి అప్పగించాలని మిల్లు యజమానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహశీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**గాజెంగి మహేశ్వర్,కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ మహమ్మద్ సలీం, వేములకుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలని, ఇప్పటికే ప్రారంభించిన ఇళ్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ శరత్, పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఎంపిడిఓ ఆదేశం




**గాజెంగి మహేశ్వర్,కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిడిఓ మహమ్మద్ సలీం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ సమయానికి హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులు మంచి పేరు తెచ్చేలా చదువుకోవాలని తెలిపారు. పాఠశాల ఆస్తులను భద్రంగా ఉంచాలని, కిచెన్ గార్డెన్‌లో పెంచిన కూరగాయలతో విద్యార్థులకు తాజా వంటకాలు అందించాలని ఆదేశించారు.

## మేడ్చల్ జిల్లాలో సీపీఐ నాలుగో మహాసభలు ప్రారంభం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**




మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో సీపీఐ మహాసభలకు బుధవారం జాతీయ కార్యదర్శి డి. రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభల్లో రాష్ట్ర, దేశ రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరగనున్నాయి. అలాగే, నూతన కౌన్సిల్ ఎన్నిక కూడా జరగనుంది. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి - మంత్రి సీతక్క పిలుపు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక వ్యాపార సంస్థ ను ప్రారంభించిన మంత్రి సీతక్క, యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లభించని పరిస్థితుల్లో,ఈ యువకులు సొంత వ్యాపారం ప్రారంభించడం గొప్ప ఆలోచన అని ఆమె కొనియాడారు.

## వినాయక విగ్రహాల తరలింపు జాగ్రత్తలు సూచించిన విద్యుత్ శాఖ

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**



వినాయక చవితి సందర్భంగా విగ్రహాల తరలింపులో జాగ్రత్తలు పాటించాలని మెట్ పల్లి డివిజనల్ విద్యుత్ శాఖ ఇంజనీర్ మధుసూదన్ బుధవారం సూచించారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు, ఇంటర్నెట్ కేబుల్ తీగలు అడ్డంకిగా మారకుండా చూడాలని, వాడుకలో లేని కేబుల్ తీగలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సూచనలను పాటించకపోతే విద్యుత్ శాఖ స్వయంగా తొలగిస్తుందని తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కంప్యూటర్ యుగకర్త రాజీవ్ గాంధీ



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

మెట్ పల్లిలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బుధవారం ఆయన విగ్రహానికి నివాళులర్పించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్తూ కంప్యూటర్ రంగంలో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేశారని, నవ శఖానికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీ పోల్ సాఫ్ట్‌వేర్‌లో జాగ్రత్తగా మ్యాపింగ్ చేయాలి



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి మధన్ మెహన్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పర్యటించి గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్లను పోలింగ్ స్టేషన్ల వారీగా టీ పోల్ సాఫ్ట్‌వేర్‌లో జాగ్రత్తగా మ్యాపింగ్ చేయాలని అధికారులను బుధవారం ఆదేశించారు. MPDO,PR AE,APO,APM లతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. సాఫ్ట్‌వేర్ పరిశీలన అనంతరం ఆయన ఈ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు - పూలమాలలు అర్పించిన కాంగ్రెస్ నేతలు



**బాచుపల్లి, ఆగస్టు 20 కరపత్రం ప్రతినిది**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ కి. శే. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూభారతదేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. బీదరికాన్ని పారద్రోలి సమసమాజం స్థాపన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమే" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఐ ఎన్ టి యు సి నాయకులు నర్సింగ్ రావు, మల్లికార్జున్, శామీర్పేట్ ప్రకాష్, ఎండి ఉస్మాన్, షఫీ, దుడ్డు రాహుల్, శైలజ, చంద్రకల తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం పాదయాత్రలో బీజేపీ కార్పొరేటర్ రావుల శేషగిరి

- ఓపెన్ నాలాలు, డ్రైనేజీ సమస్యల తో ప్రజల ఇక్కట్లు -
- ప్రజా సమస్యల పరిష్కారం వరకు పోరాటం కొనసాగిస్తాం -రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్,ఆగస్టు 20 కరపత్రం ప్రతినిది**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలో స్థానిక బిజెపి కార్పొరేటర్ రావుల శేషగిరి బుధవారం పాదయాత్ర చేపట్టారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని భవాని నగర్, రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంతాల్లో ఓపెన్ నాలాలు, డ్రైనేజీ మాన్హోల్స్ పొంగిపొర్లి రహదారులు చెత్త, బురద మట్టితో మారడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పాదయాత్ర చేపట్టిన రావుల శేషగిరిరావు ఈ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరిరావు ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ మురుగు నీటితో ఇబ్బందులు పడడం ఆయన ప్రత్యక్షంగా చూశారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని రావుల శేషగిరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రఘు, గోపాల్, బాబు శ్రీను, వెంకటరత్నం, అనిత, దుర్గ, కవిత, కుమారి, సునీత, త్రివేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఘన నివాళులు - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

- షాపూర్ నగర్‌లో కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళులర్పణ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 కరపత్రం ప్రతినిది**

మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్‌లో ఘనంగా కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన రాజీవ్ గాంధీ సాంకేతిక, విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారు అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపి, చివరి క్షణం వరకు దేశ సేవలో అంకితభావంతో పనిచేసిన ఆధునిక భారత నిర్మాత ఆయనేనని శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విస్తృతంగా పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించారు.

## న్యూ శివ ఐ కేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆంక్షా రెడ్డి

**గజ్వేల్ ఆగస్ట్ 20, కరపత్రం ప్రతినిది**




సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో న్యూ శివ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ శివ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ యజమాని సుధాకర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అనుభవం కలిగినటువంటి డాక్టర్ చే కంటి వైద్యం అందించాలని, యువత వ్యాపారాల్లో రాణించాలని, ఈ ప్రారంభోత్సవానికి తనను ముఖ్యఅతిథిగా పిలిచినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, యాదగిరి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, నాయకులు నక్క రేగొండ గౌడ్, అజ్గర్, శ్రీను, కొండల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, దప్పు గణేష్, జూపల్లి లక్ష్మణ్, ఈదుగాని శివులు, ప్రేమ్ కుమార్, సురేష్, నరేష్ గౌడ్, సమీర్, ఆఫ్రోజ్, హస్సన్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో యూరియా అందరికీ అందుబాటులో వుండే విధంగా పటిష్ట చర్యలు కలెక్టర్

- 900 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో వుంది,
- ఇంకో 1500 మెట్రిక్ టన్నుల యూరియా 10 రోజులో రానుంది.
- అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేసి సహకరించాలి.
- రైతులకు కావలసిన యూరియా మండలాల్లో అందుబాటులో ఉంది కలెక్టర్
- రైతులు సమన్వయం పాటించాలి.
- ఎరువుల విక్రయాలను సక్రమంగా నిర్వహించాలి. రిజిస్టర్ లు అప్డేట్ ఉండాలిలి
- నిరంతర పర్యవేక్షణ ముఖ్యంలి యూరియా నిల్వల పైన సమాచారం ఇవ్వాలి
- ఎరువుల పట్ల రైతులు ఆందోళన చెందరాదు.
- స్పష్టం చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్



జిల్లా లో ఎక్కడ యూరియా కొరత లేకుండా అధికారులు ప్రతీ రోజూ క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలనీ లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని , పాపన్నపేట మండలం లక్ష్మీ నగర్ గ్రామంలోని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం కలెక్టర్ పరిశీలించారు.
విక్రయ దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు..ఎరువుల రైతులతో మాట్లాడారు.
కేవలం యూరియా నే కాకుండా నత్రజని ఆధారిత కాంప్లెక్స్



ఎరువులను, నానో యూరియాను కూడా వాడవలసిందిగా సూచించారు.ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు కొద్దిమంది కావాలని వదంతులు సృష్టించడం ద్వారా రైతులు సెప్టెంబర్లో కొనవలసిన యూరియా కూడా ఇప్పుడే కొనడానికి షాపులు దగ్గర రావడంతో రద్దీ పెరుగుతుందని అలానే వదంతులు నమ్మవద్దని వచ్చే పది రోజుల్లో ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు రావడానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని తెలిపారు. సెప్టెంబర్ లో కూడా మన అవసరానికి తగ్గట్టు 4000 మెట్రిక్ టన్నుల యూరియా వ్యవసాయ శాఖ నుండి మన జిల్లాకు తప్పకుండా పంపడం జరుగుతుందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ తెలిపారని కలెక్టర్ చెప్పారు.యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా రెండు రోజులకోసారి వస్తుందని వారి విస్తీర్ణాన్ని బట్టి మళ్ళీ తీసుకోవచ్చు అని కలెక్టర్ రైతులకు తెలియజేశారు.ప్రతి రైతు అవసరాలను బట్టి కొనుగోలు చేయాలన్నారు.
ఒకే షాప్ దగ్గర క్రౌడ్ కాకుండా.... రైతులు ఇబ్బంది పడకుండా...యూరియా కొనుగోలు చేసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు
ఇలాగే సాగు కి సరిపడా యూరియా అమ్మకం పూర్తి అయ్యే వరకు వ్యవసాయ, స్పెషల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.
ఏ మండలం లో ఎంత స్టాక్ ఉందనే సమాచారం రైతులకు తెలపాలన్నారు ఎవరికైన ఇబ్బంది కలిగితే మండల వ్యవసాయ అధికారి లేదా విస్తరణ అధికారిని సంప్రదించ్చాలన్నారు
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్ కరీంనగర్ విద్యార్థులకు శిక్షణ.



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి
ప్రముఖ విద్యావేత్త, సామాజిక వేత్త అమర్నాథ్ వాసిరెడ్డి ఏఐ యుగంలో విద్యార్థులు నిలవాలంటే కేవలం మార్కులు మాత్రమే కాకుండా నైపుణ్యాలు, సృజనాత్మకత, విలువలు ఎంతో అవసరం అని వివరించారు. రాబోయే దశాబ్దంలో టెక్నాలజీ మార్పులు సమాజంపై చూపే ప్రభావం, ఆ మార్పులను ఎదుర్కోవడానికి విద్యార్థులు ఎలాంటి లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలో స్పష్టంగా తెలియజేశారు.అదేవిధంగా, విద్యార్థులు మొబైల్ ఫోన్ల అధిక వాడకం వల్ల కలిగే నష్టాలు , జంక్ ఫుడ్ తీసుకోవడం వలన శారీరక, మానసిక ఆరోగ్యంపై పడే దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించారు. వాటిని తగ్గించే విధంగా ప్రత్యేక కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు అని ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగుపరుచుకునే దిశగా విలువైన మార్గదర్శనం పొందారు. కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు వాసిరెడ్డి అమర్నాథ్ ని అభినందించారు.

## వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలి కలెక్టర్

- ప్రస్తుతం మన జిల్లా ఎల్లో అలర్ట్ లో ఉంది
- వర్షాలు వరదల వల్ల నష్టం వాటిల్లిన
- వాటిపై తాత్కాలిక మరమ్మతులు దిశగా చర్యలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్
జిల్లాలో భారీ వరద ప్రవాహ ఉధృతి వలన నష్టం వాటిల్లిన వాటిపై తాత్కాలిక మరమ్మత్తులు దిశగా జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం కలెక్టర్ అల్లాదుర్గ్ మండలంలో పర్యటించి మండల కేంద్రం లోని బట్టి కుంట తెగిపోయిన కట్టను పరిశీలించి అనంతరం చిల్వర్ గ్రామంలోని చెరువు కట్టను ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులతో పరిశీలించి వివరాలను అడిగి





తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసాయని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగింది అన్నారు. వర్షాలు వరద నీటితో లోతట్టు నీరు చేరిందని.అల్లాదుర్గ్ మండలంలో వర్షపాత నమోదు వివరాలు, వరద ప్రవాహ ఉధృతికి కోతకు గురైన రోడ్లు, చిలువూర్ చెరువు కట్టకు సంబంధించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఇంకా ఆరంజ్ అలర్ట్ లో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ తెలిపారు. చెరువులు నిండి అలుగు పారి ఇండ్లల్లో ప్రవేశించే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్లు కోతకు గురైన దగ్గర,ఇసుక బస్తాలు సిద్ధం చేసుకుని అవసరమైన దగ్గర ఉపయోగించుకొని పునరుద్ధరించాలని ఆదేశించారు.లో లైన్ కాజ్ వేలు పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ లో బీజేపీ పార్టీ కి భారీ షాక్



కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 20
కెసిఆర్ కౌశిక్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు
ఈటెల రాజేందర్ ముఖ్య అనుచరులు శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి అద్వర్యం లో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు హుజురాబాద్ రాజకీయాల్లో మరో మలుపు నమోదైంది.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారి ఆధ్వర్యం లో ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న ప్రేమ బిఆర్ఎస్ పార్టీ నే తెలంగాణకు శ్రీరామ రక్షా కెసిఆర్ మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావలి అని పలువురు ముఖ్యనేతలు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు:**

- **అనుమల్ల శామ్‌సుందర్ రెడ్డి (సింగిల్ విండో చైర్మన్ జూపాక )**
- **కట్కూరి మల్లా రెడ్డి(వార్త మల్ల రెడ్డి )**
- **కట్కూరి కోమల్ రెడ్డి ఉప సర్పంచ్**
- **అనుమల్ల రాజి రెడ్డి (సీనియర్ నాయకులు )**

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**
భాజపా పార్టీ ప్రజల కోసం ఏం చేయలేకపోయింది. హుజురాబాద్ అభివృద్ధి కేవలం కౌశిక్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యం. ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న నాయకత్వం మాకు ఎంతో నమ్మకం కలిగించింది. అందుకే మేమంతా ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం రేపు జరిగే అన్ని స్థానిక సంస్థల ఎన్నికలో హుజురాబాద్ లో గెలిపించుకుంటాం బి ఆర్ ఎస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తాం అని తెలిపారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ**
హుజురాబాద్ ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరం కలిసి స్థానిక సంస్థలో హుజురాబాద్ లో బి ఆర్ ఎస్ జండా ఎగరవేస్తాం అని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ శక్తి మరింతగా పెరిగి, ప్రజా ఆశయాలు నెరవేరే దిశలో ముందుకు సాగుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బాండ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీనివాస్ మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులూ శాంతన్ రెడ్డి పాల్గొన్నారు

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**– మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు**

కరపత్రం ప్రతినిధి అందోలు
మొక్కలు నాటి వాటిని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అందోలు-జోగిపేట మున్సిపల్ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అన్నారు. 17వ వార్డుకు సంబంధిచిన ప్రతి గడపగడపకు వెళ్లి గులాబీ, మామిడి, ఉసిరి మొక్కలతో పాటు కొన్ని రకాల చెట్ల మొక్కలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ప్రకృతి బావుండాలంటే ప్రతి ఇంట్లో చెట్లను పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే చెట్లే ప్రగతికి మెట్లని పెద్దలు అంటుంటారని తెలిపారు. ప్రకృతిని కాపాడాలంటే తమ తమ ఇంట్లో ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవార్డుకు సంబంధించిన నాయకులు జంగిలి వెంకటేశం హరివ వెంకట్ తోపాటు యువకులు పాల్గొన్నారు.





## నేడు జోగిపేటలో పెద్దమ్మతల్లి ఆలయ శంకుస్థాపన



కరపత్రం ప్రతినిధి అందోలు
అందోలు నియోజకవర్గం జోగిపేట పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం 5.30 గంటలకు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన పూజ కార్యక్రమం ఉంటుందని ఆ సంఘ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కుల బంధువులంతా హాజరుకావాలని వారు కోరారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం పట్టణ సంఘ భవనంలో సమావేశం ఉంటుందని తెలిపారు."

## ఇల్లందకుంట మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఆగస్టు20
ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు.సైన్స్ ని ప్రోత్సహించారు., టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు.శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు.ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి



యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు.ఈ కార్యక్రమలో:- ఉప్పల శ్రీనివాస్ రెడ్డి కనుమల్ల సంపత్ వంగ రామకృష్ణ గొడిశాల పరమేశ్వర్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి గంగారం మహేష్ పెద్ది శివకుమార్ గొడుగు మానస మీసా రాజయ్య భోగం సాయిరాం తోడేటి కిషన్ బండి మల్లయ్య మర్రి వీరారెడ్డి గోరుకుంట్ల స్వామి బైరెడ్డి కొండారెడ్డి గడ్డి శ్రీనివాస్ మోతే మహేందర్ మంకు



ఐలయ్య గొట్టే రాజశేఖర్ తాడెం దిలీప్ దంసాని తిరుపతి రావుల రాజబాబు దార నరేష్ రేణిగుంట రవీందర్ రావుల మోహన్ రెడ్డి ఉప్పుల మల్లారెడ్డి ఉప్పుల శ్రీనివాసరెడ్డి శాతాల మధు మారేపల్లి వంశీ జక్కు కుమారస్వామి ఆకనపల్లి వెంకటేష్ గుండార కిరణ్ పైడిపల్లి దేవేందర్ ఎండి అజ్గర్ పాషా దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.